# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజూల దాసు


తెలంగాణ సోమవారం, 04 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 06 పేజీలు 08 వెల : 6/-


## దేశ ఆర్థిక వ్యవస్థలో చేనేత రంగం కీలకం..

- అంతర్జాతీయ చేనేత హబ్‌గా రాష్ట్రం
- చేనేతలో సంస్కరణలకు కేంద్రం సిద్ధం : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చేనేత, వస్త్ర పరిశ్రమ కీలకమైన భాగమని, దీని ద్వారా దాదాపు 5 కోట్ల మందికి ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఉపాధి లభిస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శిల్పారామంలో జరిగిన చేనేత వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మేకిన్ ఇండియా కార్యక్రమం ద్వారా చేనేత రంగాన్ని ప్రోత్సహించడంతో ఏటేటా అభివృద్ధి చెందుతూ.. ప్రస్తుతం దేశ జీడీపీలో 2.3 శాతంగా ఉందని తెలిపారు. 2023-24లో ఈ రంగం ద్వారా రూ. 3 లక్షల కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయని, దీన్ని 2030 నాటికి రూ.9 లక్షల కోట్లకు పెంచాలనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం కృషిచేస్తోందని చెప్పారు. అందుకే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం(పీఎల్ఐ),నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఎన్‌హెచ్‌డీపీ) ద్వారా నేతన్నలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని, వారికి అంతర్జాతీయ మార్కెటింగ్ సదుపాయాలతో పాటు మౌలిక వసతుల కల్పిస్తోందని చెప్పారు. అలాగే రాయితీలతో కూడిన రుణాలు, జాతీయ, రాష్ట్రీయ పురస్కారాలు పొందిన నేతన్నలకు రూ.8 వేల నెలవారీ పెన్షన్ కూడా ఇస్తోందని గుర్తు చేశారు. రాష్ట్రానికి చెందిన 20 మంది చేనేత కార్మికులు.. తమ ప్రతిభను ఆస్ట్రేలియా, జర్మనీ, ఇటలీ, అమెరికా దేశాల్లో జరిగిన ఎక్స్‌పోలో ప్రదర్శించారని చెప్పారు. అంతర్జాతీయ చేనేత హబ్‌గా రూపుదిద్దుకుంటోందన్నారు. పోచంపల్లి, ఇక్కత్, గద్వాల్, నారాయణపేట కాటన్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీర, తేలియా రుమాల్, వరంగల్ తివాచీ వంటి చేనేత ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు(జీఐ ట్యాగ్) లభించిందని తెలిపారు. చేనేత రంగంలో అవసరమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, సమగ్రమైన ప్రణాళిక తో వస్తే కేంద్రంతో మాట్లాడేందుకు తాను సిద్ధంగా ఉన్నాననిచెప్పారు. దేశ వ్యాప్తంగా ఏడు పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్‌లు ఖరారు చేస్తే.. అందులో ఒకటి రాష్ట్రానికి కేటాయించారన్నారు.



## ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టొద్దు..

తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడటం మాని తొలుత నికర జలాలు, మిగులు జలాలు, వరద జలాల గురించి తెలుసుకోవాలని సూచించారు. బనకచర్ల కోసం వరద జలాలు వాడుకుంటామన్న లోకేశ్ వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని మండిపడ్డారు.

## పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు ఏర్పాటు చేయండి

**సాధ్యాసాధ్యాలపై నివేదికలివ్వండి**

**అధికారులతో సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క టీజీ జెన్‌కో అధికారులను ఆదేశించారు. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు అనువుగా ఉన్న 23 ప్రాంతాల్లో సాధ్యాసాధ్యాలపై నివేదికలు సమర్పించాలని సూచించారు. ఆదివారం ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల వద్ద ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులతో సమీక్ష నిర్వహించారు. జూరాల నుంచి పులిచింతల వరకు ఉన్న హైడల్ విద్యుత్తు ప్లాంట్లల్లో విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కన్సల్టెంట్ల సేవలను వినియోగించుకోవాలని ఆదేశించారు. పగలు సోలార్, రాత్రివేళ ఇతర మార్గాల ద్వారా విద్యుత్తును అందించే ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రాబోయే తరాల సంక్షేమం కోసం పర్యావరణహిత విద్యుత్తును ఉత్పత్తిచేయాలని, డిమాండ్‌ను బట్టి 20 ఏండ్లకు సరిపడా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రీన్ హైడ్రోజన్, ఫ్లోటింగ్ సోలార్, రూఫ్‌టాప్ సోలార్, థర్మల్, పవన విద్యుత్తు, అణువిద్యుత్తు, బ్యాటరీ స్టోరేజీ వంటి ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు చేపట్టాలని చెప్పారు. సీఎండీ నుంచి సిబ్బంది వరకు సాంకేతికను పెంపొందించుకునేందుకు మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వాలని, అందుకు ఈ అవసరమైన సిలబస్‌ను రూపొందించాలని సూచించారు.

## ఆమె గురించి మాట్లాడటం వృథా అని కేసీఆర్‌కు చెప్పా..

- కేసీఆర్ బద్ధ శత్రువుల మాటలే ఆమె మాట్లాడుతున్నారు
- ఎమ్మెల్సీ కవితపై జగదీశ్‌రెడ్డి విసుర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తనను ఉద్దేశించి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి ఆమెకు ఉన్న జ్ఞానానికి జోహార్లు అంటూ ఎద్దేవా చేశారు. తాను పార్టీకి సైనికుడినని, ఈ మధ్యకాలంలో కేసీఆర్‌ను 50సార్లు కలిసినా బనకచర్ల, వ్యవసాయ సంబంధిత అంశాలపైనే చర్చించామన్నారు. కవిత ప్రస్తావన వచ్చినపుడు ఆమె గురించి మాట్లాడటం వృథా అని చెప్పానని పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. “నల్గొండ జిల్లాలో 25 ఏళ్లలో జరిగిన ఉద్యమాలకు, గెలుపునకు నాదే బాధ్యత అయితే.. ప్రస్తుత ఓటమికి కూడా బాధ్యుడినే. కొందరు ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారు. అది వారి భ్రమే. కేసీఆర్‌కు బద్ధశత్రువులుగా ఉన్నవాళ్లు, బీఆర్ఎస‌ను ఖతం చేయాలని చూస్తున్నవాళ్లు అంటున్న మాటలనే ఆమె మాట్లాడుతున్నారు” అని విమర్శించారు. కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని, వచ్చి ఉంటే స్పందించేవాడినని చెప్పారు. కేసీఆర్ లేకపోతే ఎవరూ లేమన్న దాంట్లో ఎలాంటి సందేహం లేదన్నారు. తాను చావుతప్పి కన్నులొట్టబోయినట్టు గెలిచానని.. కానీ కొంతమంది గెలవనేలేదు కదా అని పరోక్షంగా కవితను విమర్శించారు.

## 968 టీఎంసీల నీటి వాటాపై డిజైన్లు

- ఆ మేరకు నూతన ప్రాజెక్టుల నిర్మాణం
- బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశల్లో అడ్డుకుంటాం
- తుమ్మిడి హెట్టి, ఇచ్చంపల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం
- పత్తిపాక రిజర్వాయర్ డీపీఆర్ తయారీకి రూ.1.10 కోట్లు మంజూరు
- 3 బ్యారేజీలు లేకుండా రికార్డు స్థాయిలో 2.81 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి
- రామగుండంలో ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషి : రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రులు తుమ్మల, శ్రీధర్‌బాబు, పొన్నం, అడ్లూరి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



గోదావరిలో తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల నీటిని పూర్తిగా వినియోగించుకునేలా ప్రాజెక్టులు నిర్మిస్తామని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఉత్తమ్ ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా అంతర్గాం, ముర్మూర్, బ్రాహ్మణపల్లి, ఎల్లంపల్లి, సోమనపల్లి, మద్దిరాల, తొట్యాలపురం గ్రామాలకు, 17ఎల్ ద్వారా కుక్కలగూడూరు, నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల ఎకరాలకు పైగా నీరు అందుతుందన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) కోసం రూ.1.10 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని, మూడు బ్యారేజీల మరమ్మత్తులు చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ఇచ్చంపల్లి, తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీలు నిర్మిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ ద్వారా సరఫరా చేసిన బియ్యం అక్రమ రవాణాకు గురయ్యాయని, ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3.17 కోట్ల మంది పేదలకు రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, రామగుండం ప్రాంతంలో అదనంగా 6,500 కార్డులు మంజూరు చేశామని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మహిళలను కోటీశ్వరులు చేయడమే తమ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నామని, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల మంథని, పెద్దపల్లి జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందలేదని విమర్శించారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంతో 2.40 లక్షల ఎకరాలకు సాగునీరు స్థిరీకరణ అవుతుందని, కొత్తగా 10 వేల ఎకరాలకు నీరందుతుందని తెలిపారు. రామగుండంలో ప్రయివేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తామని అన్నారు.లారీ యజమానుల సమస్యలు పరిష్కరించేందుకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించారు. స్థానిక సింగరేణి ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు

## ‘ఉప’ పోరులో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి



జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల భేటీలో కే తారకరామారావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ అసమర్థ, అవినీతి పాలనకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జునఖర్గే వంటి కాంగ్రెస్ అగ్రనేతలు డిక్లరేషన్ల పేరుతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెసోళ్లకు రానున్న ఉప ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెట్టాలని పిలుపునిచ్చారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు కూడా ఆగిపోతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణభవన్‌లో ఆదివారం నిర్వహించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలు, యూసుఫ్‌గూడ డివిజన్ బూత్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ మహానగరంలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్‌కు ప్రజలు ఇవ్వలేదని, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మాగంటి గోపినాథ్ అన్ని స్థానాలను గెలిపించారని, అడ్డిమారు గుడ్డి దెబ్బలా గోషామహల్ సీటును బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆయన ఏ పార్టీలో ఉన్నారో తెలియదని ఎద్దేవా చేశారు. ఉప ఎన్నికలు రేపే అన్నట్టుగా సీరియస్‌గా తీసుకొని గోపినాథ్‌కు కానుకగా, అశ్రునివాళిగా జూబ్లీహిల్స్ స్థానాన్ని తిరిగి గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో గుడిసెలు, రేకులు వేసుకున్న సుమారు లక్షమంది పేదలకు జీవో నంబర్ 58 ద్వారా పట్టాలు ఇచ్చి, వారి జీవితాలను నిలబెట్టిన నాయకుడు మన కేసీఆర్ అని కేటీఆర్ గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను అగ్రగామి నగరంగా తీర్చిదిద్దిందని చెప్పారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

సోమవారం,
04-08-2025
2

## మానుకోటలో ఘనంగా గోపా స్వర్ణోత్సవ వేడుకల నిర్వహణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వికాస్ డిగ్రీ కళాశాలలో ఆదివారం గోపా మహబూబాద్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ సంస్థ ఆవిర్భావించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తొలుత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు, జిల్లాలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులు యాసారపు వెన్నెల, మారగాని సాయి లను, శాలువాలతో సత్కరించి ప్రతిభ పురస్కారాలను అందించారు అందించారు. ఈ సందర్భంగా గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్లంతా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వృద్ధిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిక్కి వెంకటేశ్వర్లు, చీకటి శ్రీనివాస్, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు జెర్రిపోతుల వెంకన్న, ఉపాధ్యక్షుడు పెద్ది వెంకన్న, గునిగంటి కమలాకర్, చిర్రా యాకాంతం, ముంజాల రాజేందర్, ఐ జేయు జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్, తొర్రూర్ గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, నాయకులు చీకటి అశోక్, గునిగంటి శ్రీనివాస్, గండి వీరేందర్, వేణు, తదితరులు పాల్గొన్నారు

## మాజీ తాసిల్దార్‌కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలో తాసిల్దారిగా పనిచేసిన కూరపాటి అనంతరాజు షష్టిపూర్తి సందర్భంగా కూరపాటి అనంతరాజును మరియు వారి సతీమణిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సోయం రఘు ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు అంబటి శాంతయ్య ,జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్, సిపిఎంఎల్ నాయకులు కోలేటి నాగేశ్వరరావు ,సీనియర్ జర్నలిస్ట్ నన్నక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన తెదేపా నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలుగుదేశం పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు కుమారుడు-కోడలు అనిల్ కుమార్ తులసిల పుత్రుడు జస్విన్ కుమార్ కు, కుమార్తె-అల్లుడు బత్తినేని రమేష్ పుష్ప లతల పుత్రిక క్రితికలకు ఆదివారం పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ,గోపయ్య స్వామి వారి సన్నిధిలో నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమం నిర్వహించగా,తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డా.వాసిరెడ్డి.రామనాథం తెదేపా,మరియు వివిధ పార్టీల నాయకులతో కలిసి చిన్నారులను ఆశీర్వదించారు. కొండబాలకరుణాకర్ మల్లం పాటి అప్పారావు, రావుట్లసత్య నారాయణ, మైనేని.రవికుమార్, మర్నీడి.పుల్లా రావు, దో మందుల. సామేలు, తేలుకుంట్ల. శ్రీనివాసరావు, చేకూరి. శేఖర్ బాబు, బోజడ్ల .అప్పారావు, మేడా. వెంకటేశ్వరరావు, రాయల.కోటేశ్వరరావు, కర్నాటి అశ్వని కుమార్, మల్లెం పాటి లహరి,పాలడుగు.కృష్ణ ప్రసాద్,యలమంచిలి.శివ చౌదరి, అనుమోలు.సతీష్,రావి.కోటేశ్వం రావు, మందపల్లి. రజని, చుండూరు. రాజేశ్వరి, మన్నెపల్లి. రత్న కుమారి, మేడే పల్లి. రాణి, కోనేరు. రాణి వివిధ హెూదాలలో వున్న నాయకులందరు చిన్నారుల ను ఆశీర్వదించారు.

## ఖమ్మం జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టిన కళాబృందం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా హైదరాబాద్ పట్టణంలోని బోటింగ్ బాయ్స్ హాస్టల్ దగ్గర ఉమ్మడి పది జిల్లాల ప్రచారం కొరకు ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారు శిక్షణ నిర్వ హించార. తెలంగాణ ఉమ్మడి పది జిలా ల్లోకి వచ్చినటు వంటి కళాబృందాల ప్రదర్శనను బట్టి వారి యొక్క స్థానాన్ని ఎంపిక చేయటం జరిగింది.ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా ప్రధమ స్థానంలో నిలబడటం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలూరి రాము జానపద కళాబృందం స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ప్రేమ కుమారి బృందం సంయుక్తంగా మొదటి స్థానం నిలబడటం జరిగింది ..ఈ కార్య క్రమంలో కళాకారులు పోలూరి రాము కుక్కల శ్రీకాంత్, కొచ్చర్ల గురవయ్య ,ఊటు కూరి రాంబాబు, పల్లె సుద్దుల శ్రీను ,నరాటి చంద్రమోహన్ ,తోటపల్లి నాగేశ్వరరావు ,మధు నరాటి సత్యనారాయణ, ప్రేమ కుమారి ఈశ్వరమ్మ కార్యక్రమంలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డిడి రమేష్ బాబు గారు అదేవిధంగా రిసోర్స్ పర్సన్స్ లింగస్వామి మాదు గుల నరసింహ అధికారులు 10 జిల్లాల కళాకారులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వానమామలై సత్యనారాయణ పెద్ద సార్ యాదిలో విద్యార్థులు

### పాఠశాల విద్యార్థులందరినీ కలిపిన ఆయన కుమారుడు

### కళా ప్రవీణ్‌కి కృతజ్ఞతలు చెప్పిన విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని శ్రీరాంపూర్ కాలనీలోని భగత్ సింగ్ విద్యా మందిర్ ను నడిపిన వానమామలై సత్యనారాయణ (పెద్ద సార్) ను గుర్తు చేసుకుంటూ, ఆయన కుమారుడు కళా ప్రవీణ్ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం ఆ పాఠశాలలో చదివిన సుమారు 800లకు పైగా విద్యార్థులతో పెద్ద ఎత్తున అప్పటి స్కూల్ పాత ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఒక సాధారణ వ్యక్తిగా 1983లో తుమ్మ చెట్ల కిందవెదు రు బొంగులు తడకలతో ప్రారంభమైన పాఠశాల క్రమక్రమం గా దిన దిన అభివృద్ధి చెందుతూ విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దింది. ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులు అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావాలన్న ఆయన కుమారుడు కళాప్రవీణ్ గత మూడు నాలుగు నెలలుగా చేసిన ప్రయత్నానికి నిదర్శనంగా ఆ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆయన వారిపట్ల చూపించిన ప్రేమ భయాలను ఆప్యాతను నెమరు వేసుకుంటు ఆ పాత జ్ఞాపకాలలో నెమరు వేసుకున్నారు.

### ర్యాలీగా మొదలై పుస్తక పంపిణీతో ముగింపు

పాఠశాల పెద్ద సార్ జ్ఞాపకంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు వచ్చిన విద్యార్థులు అందరితో శ్రీరాంపూర్ కాలనీ స్టేట్ బ్యాంకు ముందుగల గ్రౌండ్ నుండి ప్రారంభమై కటిక దుకాణాల వద్ద గల పాఠశాల ప్రాంగణం వరకు ర్యాలీగా రావడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన వేదిక పైకి పెద్ద సార్ జ్ఞాపకంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో మొదల ుపెట్టి ఆ పాఠశాలలో చదువులు చెప్పిన ప్రతి ఒక్క గురువులు మరియు రోజు బెల్లు కొట్టే అటెండర్ లను కూడా పెద్ద సారు సతీమణి పద్మజ, కుమారుడు కళా ప్రవీణ్ కూతురు వైజయంతి మాల లను వేదిక పైకి పిలిచి గౌరవించుకోవడం జరిగింది. అనంతరం ఆయా సంవత్సరాల పిల్లలు అందరూ ఒకే వేదిక పైకి రావడం, పెద్ద సార్ తో గల జ్ఞాపకాలను వారి చిన్నతనం గుర్తులను నెమరు వేసుకున్నారు. చివర్లో ఆయన గురించి పలువురు విద్యార్థులు రాసిన జ్ఞాపకాలతో కూడిన రచనలు, పాఠశాల ఏర్పాటు విధానం పెద్ద సారు గురించిన పలు కథనాలను అందిస్తూ సత్య పథం అనే పుస్తకాన్ని ఆవిష్కరించి సభకు వచ్చిన గత విద్యార్థులందరికీ ఆయన గుర్తుగా ఇవ్వడం జరిగింది.

### సార్ చూపిన త్రోవలో ప్రయోజకులైన వారందరో

పెద్ద సార్ పైకి గంభీరంగా కనిపించినా, ఆయన మాటలలో కరుకుదనం ఉన్న తన వద్ద చదువుకున్న పిల్లలు ప్రయోజకులుగా మారాలి అన్నదే ఆయన అభిమానంగా ఉ ండేది. ఆయన మాటల్లోని ఆ కరుకు ధనమే నేడు ఎం దరినో ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడిందని పలువురు ఆయనను కొనియాడుతూ ఆయనను స్మరించు కున్నా రు. దాదాపు 30 సంవత్సరాలు పాఠశాల ను నడిపి చాలా మంది తోటి గురువులకు ఉపాధి చూపించడమే కాకుండా మరెం దరో విద్యార్థులకు బతుకు బాటను వేశారు. వారంతా నేడు ఒకే వేదిక వచ్చి వారి అనుభవాలను చెబుతుంటే వారు ఎంతలా కష్టపడ్డారో ప్రయోజకులైన మారిన వారే నిదర్శనం. ఆ పాఠశాలలో చదువుకున్న పలువురు డాక్టర్లు టీచర్లు,పీహెచ్డీ, బార్డర్లో సైనికులు, వార్తా రంగంలో రిపోర్టర్లు, అటవీ శాఖలో, ఫోటోగ్రాఫర్లుగా, నృత్య కళా కారులుగా ఇతర ప్రైవేటు రంగాలతో పాటు సింగరేణిలో నూ పాఠశాల పేరుకు తగ్గట్లు విప్లవ భావాలు కలిగిన కార్మిక సంఘం నాయకులుగాను ఎదిగిన వారున్నారు.



వానమామలై
సత్యనారాయణ

### డొక్క చింపి డోలు కడతానన్న... రూల్ కర్రతో కొట్టినా...

ఇప్పుడంటే పాఠశాలల్లో దండించడం లేదు కానీ ఆ రోజుల్లో పిల్లలను భయపెట్టడానికి క్రమశిక్షణ నేర్పడానికి సాధార ణంగా విద్యార్థులను దండించేవారు. పెద్ద సారు మాత్రం తప్పు చేసిన వారిని క్రమశిక్షణ నేర్పడానికి డొక్క చించి డోలు కడతానని బెదిరిస్తూ తప్పు చేసిన వారిని ఎప్పుడు తన చేతిలో ఉండే రూల్ కర్రతో చేతి వెనుక మట్టలపై మెల్లిగా కొట్టేవారు. ఆరోజు ఆయన కొట్టిన దెబ్బలే లేకుంటే భయం అనేది లేకుండా పోయేదని ఆ క్రమశిక్షణతోనే ఇప్పుడు జీవితంలోను క్రమశిక్షణ బతక గలుగుతున్నామని పలువురు కొనియాడారు.

### నృత్య సన్నివేశానికి ఉద్వేగ పూర్వకంగా మారిన సభ

పాఠశాలలో చదువుకున్న ఆయా సంవత్సరాల విద్యార్థు లందరూ వారి పాఠశాల పట్ల వారి అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మమేకం కాగా పలువురు భరతనాట్యం మరియు అనుకరణ లాంటి చేయగా మిలీనియం బ్యాచ్ వారు చేసిన డ్యాన్స్ ప్రదర్శనలో పెద్ద సారు ఫోటోను తెరమీదకు తీసు కొచ్చిన విధానంతో పలువురు హర్షద్వానాలు చేయడం ఆ వేదికకు వన్నె తీసుకువచ్చింది. ఆ పెద్ద సారు ఫోటోను తెర మీదికి తీసుకువచ్చిన క్షణంలో ఆ వేదిక పూర్తిగా ఒక ఉ ద్వేగపూరిత మైన వాతావరణానికి లోనై లేచి నిలబడి చప్పట్లతో మారు మ్రోగేలా చేశారు. మా పెద్ద సార్ ను గుర్తు చేసుకునే అవకాశం కల్పించడానికి పాత విద్యార్థులందరినీ ఒకే వేదిక పైకి తీసుకురావాలని కష్టపడిన మా పెద్ద మేడం పద్మజ ఆయన కుమార్తె వైజయంతి మాల ముఖ్యంగా ఆయన కుమారుడు వానమామలై కళా ప్రవీణ్ కి కృతజ్ఞతలతో ఆ పాఠశాలలో చదివిన విద్యార్థి భావోద్వేగానికి లోనయ్యారు.

## ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ధార్మిక సభ విజయవంతం

### మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ముస్లిం ఐక్య సంఘం బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ధార్మిక సభ విజయవంతం అయిందని మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా అన్నారు.ఈ సభకు గ్రామంలో నీ ముస్లిం సోదర సోదరీ మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా ముజాహిద్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ తెలుగు ప్రసంగీకులు అఫ్రోజ్ అహ్మద్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ధార్మిక విద్యను అభ్యసించి మంచి పౌరులుగా మెలగాలని, తల్లిదండ్రులు పిల్లలకు ప్రాపంచిక జ్ఞానంతో పాటు ధార్మిక విద్యను నేర్పించి, నైతిక విలువలు పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ముస్లిం సమాజం అన్ని రంగాలలో వెనుకబడి ఉ న్నదని ఆర్థికంగా ,సాంఘికంగా ,రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు ముస్లింలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్,మండల ప్రధాన కార్యదర్శి చాంద్సాహెబ్, ఉపాధ్యక్షులు షాజహాన్, కార్యదర్శి రఫీ, దస్తగిర్, సభ్యులు బాబు, షరీఫ్, మజీద్ కమిటీ అధ్యక్షులు జానిమియా,సభ్యులు రంజాన్, మధార్, సలీం, నాగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకోకపోతే ఏ యుద్ధాలు లేకుండానే మానవాళి విధ్వంసం

### చొప్పకట్లపాలెంలో ఇంప్రూవ్ యువర్ డే క్లాస్

### ప్రకృతిని కాపాడుకోవడం ప్రజలందరి కర్తవ్యం కావాలి

### పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ప్రకృతిని కాపాడుకోవడం ప్రజలందరి కర్తవ్యం కావాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ఇంప్రూవ్ యువర్ డే అనే వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతి నిర్వహించారు. ఈ శిక్షణా తరగతిలో ఎంపిక చేసిన 60మంది అభ్యర్థులు పాల్గొన్నారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోకపోతే ఏ యుద్ధాలు లేకుండానే మానవాళి విధ్వంసం జరగనుందని అన్నారు. నీళ్ళు కొనుక్కుంటున్న మనం గాలి కొనుక్కుని బ్రతకాల్సిన పరిస్థితులు ఎదుర్కోబోతున్నామన్నారు. ప్రతి మనిషి తన ఇంట్లో ఆహారాన్ని, ఔషధాలను అందించే మొక్కలను నాటాలని, పిల్లల పెంపకంలో మొక్కలను పెంచడం అలవాటు చేయాలన్నారు. ఆర్థిక క్రమశిక్షణతో పాటు కుటుంబ విలువలు కాపాడుకోవడానికి కృషి చేయాలని కోరారు.మెరుగైన సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగ బద్ధంగా, శాస్త్రీయ దృక్పథంతో వ్యవహ రించాలని కోరారు. అలవాట్లను మార్చుకోవడం ద్వారా మనిషి మహాత్ముడిగా ఎదగొచ్చన్నారు. విజయాలు సాధించేందుకు ఆటంకంగా నిలిచే మైండ్ ట్రాప్స్ వదిలించుకోవడం తప్పనిసరి అవసరమన్నారు. ఈ ప్రపంచంలో పనికిరాని వ్యక్తి అంటూ ఉండరన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య, కొండేటి అప్పారావు, బోయినపల్లి సురేష్,కొండేటి ప్రవీణ్,నెల్లూరు కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు తన్నీరు పుల్లారావు, సిపిఎం నాయకులు కిలారు సురేష్,బూర్గుల అప్పాచారి,చలమల అజెయ్, హరికిషన్ రావు,బండి శ్రీను,పున్నయ్య,బొప్పాల అజెయ్,తెలుగుదేశం నాయకులు ఏసుపోగు నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కుర్ర పాపారావు, యడ్లపల్లి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## " ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదు"

### ఉచిత వైద్య శిబిరంలో నూడ చైర్మన్ కేశ వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే మహాభాగ్యం అని, ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు సూచించారు. నిజామాబాద్ నగరంలోని శివాజీ నగర్ మున్నూరుకాపు కళ్యాణ మండపంలో యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమానికి నుడా చైర్మన్ కేశ వేణు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటే మనిషి ఏ పనిలోనైనా విజయం సాధిస్తాడని, ఆరోగ్యానికి మించిన సంపద లేదని ఆయన అన్నారు. ఆర్ఆర్ చౌరస్తా, శివాజీ నగర్, చంద్ర నగర్, రోటరీ నగర్ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ఈ గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రామర్తి గోపిని మనసారా అభినందిస్తున్నానని ఆయన అన్నారు. మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన రామర్తి గోపి మాట్లాడుతూ శిబిరం విజయవంతం చేసినందుకు కాలనీ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈ ఉచితంగా వైద్య శిబిరానికి స్పెషలిస్ట్ డాక్టర్ల జనరల్ ఫిజీషియన్ విశ్వతేజ్, గుండె వైద్య నిపుణులు, రవి కిరణ్, ఆర్థోపెడిక్ సర్జన్ హర్షవర్ధన్ గౌడ్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ రాహుల్, ప్రసూతి వైద్య నిపుణులు శైలజ, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ అశ్విన్, దంత వైద్య నిపుణులు శిరీష శిబిరంలో ప్రజలకు వైద్యచికిత్సలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరద భట్టు వేణురాజ్, రామర్తి గంగాధర్, ఆది శీను, గాండ్ల లింగం, అవిన్, విక్కీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
04-08-2025


# "మోడీ ప్రభుత్వ పాలనలోనే యోగాకు ప్రత్యేక గుర్తింపు"

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

**ఆరోగ్య యోగ కేంద్రాన్ని ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్రంలో బిజెపి నుంచి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా అయిన నాటి నుంచి భారతీయ జనతా పార్టీ పాలనలో యోగాకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామా బాద్ నగరంలోని వినాయక నగర్, శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆరోగ్య యోగ కేంద్రాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధన్ పాల్ సూర్య నారాయణ మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంతర్జాతీయ స్థాయిలో యోగకు గుర్తింపు వచ్చిందని అన్నారు. నేటి ఆధునిక జీవనశైలిలో మానవుడు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న ఈ పరిస్థితుల్లో యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని 100 పొందవచ్చన్నారు. తనువు, మనస్సు, శరీరాన్ని ఏకం చేసి నిర్వహించే యోగ ఆసనాల వలన మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించు కోవచ్చు అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగకు ఎంతో ప్రాధాన్యత ఉందని అందుకే ఇటువంటి కేంద్రాల స్థాపన ద్వారా ప్రజల ఆరోగ్య అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు రోజు వారి దినచర్యలో యోగాను అలవరుచుకోవాలని సూచించారు. ఇందూర్‌లో ప్రజలకు యోగతో పాటు పౌష్టిక ఆహారాన్ని కూడా అందిస్తూన్న ఈ ఆరోగ్య యోగ కేంద్రం ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగకరంగా మారుతుంద న్నారు. ఈ ఆరోగ్య యోగ కేంద్రం ద్వారా స్థానికులకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆరోగ్య సంబంధిత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నిపుణులైన యోగ గురువుల నేతృత్వంలో ప్రతిరోజూ నిర్వహించనున్న ఈ శిక్షణలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య, లింగం యోగ యోగ గురువులు రంజిత్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు ప్రభాకర్, మఠం పవన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో జిల్లా మాస్టర్ల శుభారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపి యన్షిప్ పోటీలలో నిజామా బాద్ జిల్లా మాస్టర్స్ శుభారం భం పలికారు. తెలంగాణ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సికింద్రా బాద్ లోని జిమా□నా గ్రౌండ్ లో నిర్వహించిన ఆఫ్ సీజన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో భాగంగా జిల్లాకు చెందిన గుర్రం మనోహర్ రెడ్డి 65 ఏళ్ల పై వయసు కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించగా 35 ఏళ్ల పై కేటగిరిలో ఆమీర్ అలీ సిల్వర్ మెడల్, రాజేంద్రన్ 55 ఏళ్లపై కేటగిరీలో బ్రాంజ్ మెడల్ సాధించారు. రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల ఆరంభంలోనే ముగ్గురు మాస్టర్లు ఆయా వయోపరిమితులలో మెడల్స్ సాధించి శుభారంభం పలకడం గమనార్హం. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. మెడల్స్ సాధించిన విజేతలను జిల్లా మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శీను నాయక్, అసోసియేషన్ బాధ్యులు కె. వి. కిరణ్ కుమార్, నీతారెడ్డి, గోపిరెడ్డి తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## చలో హైదరాబాద్..

**తరలి వెళ్లిన తుంగతుర్తి ఆర్య వైశ్య నాయకులు**

**తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ జిల్లా ఉపాధ్యక్షులు**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

హైదరాబాద్ లో నాంపెల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే ఆర్య వైశ్య రాజకీయ రణ భేరి సభకు మండలం లోని ఆర్య వైశ్య సభ్యులందరు తరలి వెళ్లారు. రానున్న స్థానిక ఎన్నికలతో పాటు ఎమ్మెల్యే.ఎంపీ. ఎమ్మెల్సీ. ఎన్నికల్లో మాకు మా జనాభా దామాషా ప్రకారంగా అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని. పేద. మధ్య తరగతి కుటుంబాలకు విద్య, ఉద్యోగం. సంక్షేమ పథకాలు వర్తించే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలని. వైశ్య బంధు. ఇవ్వాలంటూ మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు. అంతకన్నా ముందు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈగ లక్షయ్య. బండారు దయాకర్. గోపారపు సత్య నారాయణ. ఓరుగంటి అశోక్. తల్లాడ కేదారి. ఓరుగంటి శ్రీనివాస్. గుమ్మడివెల్లి సోమయ్య. గుండా శ్రీనివాస్. అమంచి సోమన్న. ఈగ సోమయ్య. మాశెట్టి వెంకన్న అన్ని గ్రామాల వైష్యులు పాల్గొన్నారు .కేదారి, బండారు దయాకర్, ఇమ్మడి సోమయ్య,వివిధ మండలాల ఆర్యవైశ్యులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి రైతు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచకు చెందిన మాజీ ఆదర్శ రైతు తోటకూర జగన్ (39) చెరువులోకి వెళ్లిన పాడి గేదలను తొలుకొనివచ్చే క్రమం లో బుడుగులో కూరకపోవడంతో చనిపోయాడు. అతను రాకపోవడంతో చెరువు కాపాలకు వెళ్లిన మత్య కారుడు దేశబోయిన కొండలు గమనించి, వారి కుటుంబీకులకు సమాచారం అందించారు. వారు వచ్చాక ఈతగాళ్ళ సహాయం తో మృత దేహాన్ని చెరువు నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతునికి అమ్మాయి(7), అబ్బాయి (5), భార్య ఉన్నారు. లిచింతకాని పోలీసులు కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నారు.ల

## "మానవ జీవితంలో అత్యంత విలువైనది స్నేహ సంబంధం"

**సమాజాన్ని చైతన్యపర్చడంలో కవులు, కళాకారులు ప్రముఖ పాత్ర పోషిస్తారు**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

**ఘనంగా సంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

మానవ జీవితంలో అత్యంత విలువైనది స్నేహ సంబంధం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘం ప్రాంగణంలో కలం స్నేహం అసోసియేషన్ వారు నిర్వహించిన సంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. స్నేహం అనేది మానవ జీవితంలో అత్యంత విలువైన సంబంధం అన్నారు. కలం ద్వారా స్నేహం పెంచుకుంటూ భావాల పరస్పర మార్పిడికి వేదిక కల్పిస్తున్న కలం స్నేహం అసోసియేషన్ వంటి సంస్థలు ప్రశంసనీయం అన్నారు. సమాజాన్ని చైతన్యం చేయడంలో కవులు, కళాకారులు ప్రముఖ పాత్ర పోషిస్తారని, కళలు మానవ వికాసానికి తోడ్పడుతాయన్నారు. కలల పట్ల ఇంత మంది మహిళలు ఆసక్తి కనపరచడం అద్భుతంగా ఉందని మహిళా సాధికారాతలో భాగంగా ఎందరో కవులను తీర్చి దిద్దుతున్న జాతీయ కలం స్నేహం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య, ఉపాధ్యక్షుడు హరిప్రియను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, సాహితీవేత్తలు తమ కవిత్వంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా యువ కళాకారులు నిర్వహించిన సంగీత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి పలువురు సాహితీ, సంగీత ప్రియులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆయన యూనిఫామ్‌లో పోలీస్...






### మనసంతా మంచి చేయాలనే తపన ఆయన నైజం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ఆయన పోలీస్ యూనిఫామ్ లో ఉన్న సమాజం పట్ల నిబద్ధత కల్గిన వ్యక్తి.చాలా మంది పోలీస్ స్టేషన్ అంటే అదో దోపిడీ కూపం అనుకుంటారు. ఇప్పటికే భయం పోనీ వారు ఉన్నారు . అయితే ఫ్రెండ్లీ పోలీస్‌ను మాటల్లో కాకుండా చేతల్లో చూపుతున్న కార్తవ్యవాదీ.తమ సమస్యలు చెప్పుకోవడానికి వస్తే ఆప్యాయంగా పలకరించి సావాదనంగా సామాధానం ఇచ్చి తానే కాకుండా తన సిబ్బంది కూడా ఇచ్చే విధంగా మార్గదర్శనం చేస్తున్న మనసున్న మనిషి.ఉన్నవాడికే న్యాయం జారుగుతుంది బలవంతుడి దేరాజ్యం అన్న దానికి పూర్తిగా భిన్నం బిక్కనూర్ పోలీస్ స్టేషన్ . దానికి కర్త కర్మ క్రియ ఆయన కొంత కాలం క్రితం దోమకొండ నుండి బదిలి పై బిక్కనూర్ వచ్చిన ఎస్సై ఆంజనేయులు తన మార్క్ తో ప్రజల మనుసును గెలుచుకున్నారు . ప్రకృతి పైన, పరిసరాలు కూడా అంతా ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్ది పోలీస్ స్టేషన్, ఫామ్ హౌస్ అన్న విదంగా చెట్లు, పూల చెట్లు మొత్తం ప్రకృతితో సోయగాలు వేదజేల్లుతుతుంది. కేవలం శాంతి భద్రతలే కాకుండా సమాజానికి ఉపయోగ పడే విధంగా మార్పు తన ఉన్న చోటు నుండే ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీటీ రోడ్డు, విజిటర్ కు రేకుల షెడ్డు తో పాటు కుర్చీలు, సి.సి కెమెరాలు ఏర్పాటు చేసి పట్టణ పరిధిలోని ప్రధాన కూడళ్లలో కూడా ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వచ్చే పెద్దల తో వచ్చే పిల్లలు కు ఆదుకోవడానికి చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్‌కు వచ్చాము అన్న భావన కూడా కలుగదు. నీరు సార్వత్రిక ద్రావిని, సురక్షితమైన మంచి నీరు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచారు. చెప్పడంలో కాదు చేసి చూపడంతో ఆయన సాధించ గలుగుతున్నారు. రెండు ప్రక్కల, సీసీ గోడ,వాహనాల రేకుల షెడ్డు, రెండు వైపుమంచి పార్కింగ్ ఏర్పాటు చేసి ఒక స్పృహను నాటుతున్నారు ప్రజల్లో ట్రాఫిక్ రూల్స్ పై ఆ అవగాహనను జనింప చేస్తున్నారు. కాలయాపన కు దూరం సత్వర పరిష్కారమే ఆయన ధ్యేయం. ట్రాఫిక్ డ్యూటీ ల్లో ఫైన్ లు వేసి బయపెట్టడం కాకుండా ఆత్మీయంగా కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు లో తప్పు చేయకుండా చూస్తున్నారు. ఆయన ఒక స్నేహితుడు, మార్గదర్శి, ప్రతి పోలీస్‌స్టేషన్ ఈ విధంగా ఉంటే ఎంత బాగుండు అని సామాన్యులు సైతం అనుకునే భావన కల్పించిన బిక్కనూర్ ఎస్సై ఆంజనేయులు రాముడికి ఆంజనేయులు ఏట్లో సమస్యల పరిష్కరించి ఆదర్శంగా నిలుస్తున్న కాలియుగంలో ఆంజనేయ ధర్మాన్ని పాటిస్తున్న ఆంజనేయులు మీకు మా హాట్స్‌అప్

మీ, వంగూరు వెంకటేష్ కుమార్

# పంచాక్షరీ మహా మంత్రం సర్వ శ్రేష్టమైనది..



కాశీ జగద్గురువు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




పంచాక్షరీ మహా మంత్రం సర్వ శ్రేష్ట మైనదని కాశీ పిఠాదిపతి చంద్రశేఖర శివాచార్య స్వామీజీ అన్నారు. బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో ఆదివారం శ్రావణ మాస అనుష్ఠాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కాశీ పీఠాధిపతి జగద్గురు చంద్రశేఖర శివాచార్య స్వామీజీని గ్రామంలో పల్లకి రథంలో మహిళలు మంగళహారతులతో ఊరేగింపు నిర్వహిస్తూ ఆహ్వానం పలికారు. స్వామి వారు శ్రావణమాస లింగ పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున లింగ పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా భక్తుల నిద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు.ప్రతినిత్యం శివనామ స్మరణ చేయాలని అన్నారు. శివనామ స్మరణ జరిగే ప్రతి ఇల్లు పుణ్యక్షేత్రమే అని అన్నారు.శివనామస్మరణ భక్తి కే కాదు ముక్తికి మార్గం చూపిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ గురు సిద్ధ మణికంఠ శివాచార్యా స్వామీజీ ,మల్లికార్జున స్వామీజీ, గ్రామ పెద్దలు ప్రకాష్ పటేల్, లచ్చప్ప,విడిసి చైర్మన్ బంటు గంగాధర్,అర్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ గట్టు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద బురుడు గల్లిలో ఆదివారం శ్రీ గట్టు మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపణ మహోత్సవం భక్తులు ఘనంగా నిర్వహించారు.మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ఆరోగ్యం కోసం అర గంట కేటాయించండి.



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఆరోగ్య కోసం అర గంట అనే కార్యక్రమంన్ని ఆదివారం బోధన్ తపాలా శాఖ ఉద్యోగులు ప్రారభించారు.మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ అఫైర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా నిర్వహించబడుతున్న ఫిట్ ఇండియా మూమెంట్ సండే ఆన్ సైకిల్ అనే కార్యక్రమం నిర్వహించారు.బోధన్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ పోస్ట్స్ జాదవ్ ప్రకాష్ ర్యాలీకి పిలుపునిచ్చారు. ప్రజలు, యువత యొక్క ఫిట్నెస్ ఊబకాయము ఆరోగ్య సమస్యలు నివారించడానికి ప్రతిరోజు ఒక అరగంట సైకిల్ని నడపాలని ప్రజలలో చైతన్యం పెంపొందించడానికి ర్యాలీని నిర్వహించామన్నారు.ఈ ర్యాలీలో బోధన్ సబ్ పోస్ట్ మాస్టర్ ఆయాజ్ మెయిల్ ఓవర్సీలు రూపేష్, సూర్యకాంత్, పోస్ట్ మ్యాన్లు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-08-2025)MADk_times of varha main (13-2).qxd 8/4/2025 6:41 AM Page 4



# మహిళల ఆర్థిక స్వావలంబనకై ప్రభుత్వం చేయూత

- జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం
- సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సీతక్క





టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మహిళలకు పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం విస్తృత స్థాయిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లా మోస్రా, చందూర్ మండల కేంద్రాలలో నూతనంగా నిర్మించిన సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం ప్రారంభోత్సవాలు చేశారు. అదేవిధంగా మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి లబ్దిదారులకు రేషన్ కార్డుల మంజూరీ పత్రాలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సును కాంక్షించే ప్రభుత్వం అని అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించడమే కాకుండా ప్రస్తుతం వారిని ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులు చేస్తోందని అన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటు వంటి వాటి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని తెలిపారు. మహిళలు లాభదాయకమైన వ్యాపారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వడ్డీ లేని రుణాలను అందిస్తోందని, ఏడాదిన్నర కాలంలోనే మహిళా సంఘాలకు రూ. 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరిట మంజూరు చేస్తూ, వారికి భద్రత కల్పిస్తోందని అన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, లోన్ బీమా వర్తింపజేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రేషన్ కార్డులను కూడా మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో కూడా మహిళా సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించామన్నారు. పేదలు కడుపు నిండా భోజనం చేయాలనే సదాశయంతో తెలంగాణాలోని తమ ప్రభుత్వం దేశంలోనే మరెక్కడా లేనివిధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. 60 సంవత్సరాల వయస్సు దాటిన మహిళలకు ఇదివరకు స్వయం సహాయక సఘాలలో సభ్యత్వం ఉండేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక వారికి కూడా సభ్యత్వాలు కల్పిస్తూ ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకునే వారికి లక్ష రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను కూడా అందించేలా ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మహిళలు అందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరి, ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.

### పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా మరో ఆరు మండలాలు.. పోచారం శ్రీనివాస్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇదివరకు కేవలం నాలుగు మండలాలతో కూడిన బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గంలో పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా మరో ఆరు మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడ మున్సిపాలిటీగా రూపాంతరం చెందిందని అన్నారు. కొత్త మండలాలలో సైతం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతంగా సేవలు అందించేలా ఒకే చోట అన్ని వసతులతో కూడిన మండల కార్యాలయాల సమీకృత భవన సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి నిధులు సిద్ధంగా ఉన్నాయని, లబ్ధిదారులు నిర్మాణాలను వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకుంటే ప్రభుత్వం వారికి ఆయా దశలను అనుసరిస్తూ రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా పూర్తిగా మాఫీ చేస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు వినియోగించుకోవాలని సూచించారు. కాగా, పోడు పట్టాలను ఇప్పటికే అర్హులను గుర్తించి పంపిణీ చేశామని, ఇంకనూ కొంతమంది అర్హులు మిగిలి ఉన్నందున వారికి కూడా పోడు పట్టాలు అందించేందుకు చొరవ చూపాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి మంత్రిని కోరగా, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమాలలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, డీపీఓ శ్రీనివాస్ రావు, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీలు, సహకార సంఘాల చైర్మన్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డిలో ఏఈఓ లేక అనేక ఇబ్బందులు పడుతున్న రైతులు..

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గత రెండు నెలల నుండి వ్యవసాయ అధికారులు లేక రైతులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు కావాల్సిన సలహాలు, సూచనలు ఇచ్చే అధికారే కరువయ్యారు. గ్రామ ప్రజలు రోజు రైతు వేదిక దగ్గరికి వచ్చి వెళ్ళిపోతున్నారు. గతంలో ఏవోకు,టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ , ఫోన్లోవివరణ అడగగా ఇన్చార్జి నియమించామనిచెప్పారు. కానీ ఎప్పుడు వస్తుండో తెలియని పరిస్థితి. రైతు వేదికకు తాళం వేసి ఉంటుంది. రైతు వేదికలో ఏ ఈ ఓ, ఒక ప్రైవేట్ వ్యక్తిని నియమించుకొని వారితోనే, సమాచారాన్ని అధికారులకు సమాచారం ఇస్తున్నాడు.రైతులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు.సూచనలు వారే అధికారిగా వ్యవహరిస్తున్నారు.గ్రామ ప్రజలు ఏ ఈ ఓ, పర్మనెంట్ గా ప్రతి రోజువచ్చేటట్లు చూడాలని ప్రైవేట్ వ్యక్తి ని తొలగించాలనిగ్రామస్తులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్



టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/గాంధారి

జిల్లాలోని రాజంపేట మాజీ ఎంపీటీసీ గుర్రాల రవి కుటుంబాన్ని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదివారం పరామర్శించారు. ఐదు రోజుల క్రితం మాజీ ఎంపీటీసీ గుర్రాల రవి తండ్రి గుర్రాల పెద్ద బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తండ్రి లేని లోటు తీరనిదని ఆత్మవిశ్వాసం కోల్పోకుండా మనోధైర్యం తెచ్చుకొని ముందుకు సాగాలన్నారు. గుర్రాల పెద్ద బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరుడి శంకర్, జూకంటి మోహన్ రెడ్డి, దుబ్బని శ్రీకాంత్, మచ్చ భాస్కర్, సింహం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వనికి గుణపాఠం తప్పదు

### పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎస్. వి. శ్రీకాంత్, నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




విద్యారంగాన్ని బలోపేతం చేయని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వనికి తగిన గుణపాఠం తప్పదని పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎస్. వి. శ్రీకాంత్, నాగరాజు అన్నారు. పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో జరిగాయి. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శి ఎస్వి శ్రీకాంత్, పొడపంగి నాగరాజు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా పాలన కొనసాగిస్తుందని, ఎన్నికలకు ముందు విద్యారంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముగాస్తుందన్నారు. ఈ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడం వలన విద్య పేద, బడుగు, బలహీన వర్గాలకు భారంగా మారిందన్నారు. అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించినట్టు విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రకటించిన హామీని తుంగలో తొక్కిందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పి నేడు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం లేదని, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం చెప్పుకోవడానికి కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా తన నియంత పాలనను కొనసాగిస్తున్నారు. విద్యార్థులకు రావలసిన ఉపకార వేతనాలు సుమారు 8000 కోట్ల రూపాయలు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్, కాస్మోటిక్ చార్జెస్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ తీసుకోవడం కోసం అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే పెండింగ్ లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న డీఈవో ఎంఈఓ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి ఫుడ్ పాయిజన్ జరిగి మరణించిన విద్యార్థుల మరణాలపై న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తాం ఉన్నారు. ప్రజాప్రతినిధులను గ్రామాలలో అడ్డుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యూ జాతీయ నాయకులు పి. మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోవనగిరి మధు, జన్నారపు రాజేశ్వర్, డి. శ్రీకాంత్, వి. సంతోష్. రాష్ట్ర సహాయ కార్యదర్శిలు గౌతమ్ కుమార్, జి. మస్తాన్, జె. తిరుపతి, జి. అజయ్, డి. ప్రణయ్, కే. శ్రీనివాస్, కోశాధికారి రాణా ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రిన్స్, ఎం. నాగరాజు, తీగల శ్యామ్, ఝాన్సీ, దీపాలక్ష్మి, గణేష్, సందీప్, వెంకటేష్, రాజేష్, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చేద్మల్ తాండాలో తాన్ సింగ్ నాయక్‌కు ఘన సత్కారం

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి



లబానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ 'చలో ఢిల్లీ' యాత్రను విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చిన సందర్భంగా గాంధారి మండలం, చేద్మల్ తాండా నాయకులు, యువకులు గ్రామస్తులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఆదివారం (ఆగస్టు 3) నాడు జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో, ఎస్టీ రిజర్వేషన్ల కోసం గత నెల 26న ప్రారంభమైన 'చలో పార్లమెంట్' యాత్ర విజయవంతంగా ముగిసినందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. తాన్ సింగ్ నాయక్‌ను శాలువాతో సత్కరించి, తమ సంఘం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ, చేద్మల్ లబానా సమాజ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. లబానా సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండ పెద్ద నాయకులు కారోబార్, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి కార్యకర్తల తల్లి మృతి.. బిజెపి రాష్ట్ర నాయకులు తానాజీ రావు సంతాపం

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి



గాంధారి మండలంలోని గౌరారం కలాన్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు శ్రీనివాస్ మరియు సంతోష్‌ల తల్లి మరణం పట్ల బీజేపీ రాష్ట్ర నాయకులు హరాలే తానాజీ రావు సంతాపం తెలిపారు. ఆయన తో పాటు కాశీరం, ఎల్లప్ప, రమేష్, సాయిరాం ఇతర కార్యకర్తలు కూడా ఉన్నారు. వీరంతా దివంగత వృద్ధురాలి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మృతుడి కుటుంబానికి బిజెపి నేత తానాజీ రావు భరోసా

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలం, మాధవపల్లి గ్రామానికి చెందిన భాస్కరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మరణించారు. ఈ విషయం తెలిసిన బీజేపీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ హరాలె తానాజీ రావు, ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. భాస్కరరావుకు ఉన్న ఇద్దరు కూతుర్ల చదువు బాధ్యతలను తానే చూసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే, ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని పథకాలు సకాలంలో వారికి అందేలా కృషి చేస్తానని కూడా హామీ ఇచ్చారు.

# "వెల్నెస్ సెంటర్‌కు రూ.30 లక్షల కేటాయింపు"

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఉద్యోగుల, పెన్షనర్ల, జర్నలిస్టుల కోసం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పరిధిలో నిజామాబాదులోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న వెల్నెస్ సెంటర్ కు అదనపు సౌకర్యాలు, ఆధునీకరణకు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ వారు 30 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంభించేందుకు టెండర్లు పిలిచారని, సెప్టెంబర్ లో పనులు ప్రారంభిస్తారని మున్సిపల్ కమిషనర్ తనను కలిసిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులకు తెలిపారు. ఆ మేరకు ఆదివారం పెన్షనర్స్ భవన్లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అధ్యక్షుడు శిర్ప హనుమాన్లు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి చొరవ, సహకారం మూలంగా వెల్నెస్ సెంటర్ ను పటిష్టపరిచేందుకు అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. సంఘ ఆధ్వర్యంలో వెల్నెస్ సెంటర్ కొరకు అనేక ఉద్యమాలు, ప్రాతినిధ్యాలు చేయటం మూలంగా వెల్నెస్ సెంటర్ అన్ని సదుపాయాలతో, సౌకర్యాలతో మరమ్మత్తులు, ఆధునీకరణ ప్రక్రియ జరగనున్నదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆల్ పెన్షనర్స్ యూనియన్ నాయకులు నరేంద్ర, రాధా కిషన్, లావు వీరయ్య, సాంబశివరావు, పురుషోత్తం రావు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

## నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి, హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శ్యామల పవన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి, హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ప్రకటించారు. ఆర్మూర్ లోని నటరాజ ఫంక్షన్ హాల్ లో నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు గంగా మోహన్ చక్రవర్తి అధ్యక్షతన నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి, హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి, శ్యామల పవన్ కుమార్ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గంగా మోహన్ చక్రు మాట్లాడు తూ.. జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో రెండుసార్లు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీలను నిర్వహించామని, భవిష్యత్తులోనూ ఎలాంటి టోర్నమెంట్ లైన రాష్ట్ర సంఘం అనుమతితో నిర్వహించడానికి ముందుంటామన్నారు. జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ఏర్పడిన తర్వాత ఉమ్మడి జిల్లాలోని ప్రతిభావంతులైన హ్యాండ్ బాల్ క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి వారికి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తూ, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. అలాగే జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహణకు అవకాశాన్ని కల్పించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ కు జిల్లా హ్యాండ్ బాల్ సంఘం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ గంగా మోహన్ చక్రు అధ్యక్షతన జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఏర్పడినప్పటి నుంచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ టోర్నమెంట్లు నిర్వహిస్తూ క్రీడాకారులకు శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నందుకు గాను సంఘం బాధ్యులను అభినందించారు. భవిష్యత్తులో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుల తరఫున సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమ ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో గంగ మోహన్ చక్రు, పింజా సురేందర్, కోశాధికారి గట్టడి రాజేష్ ఆధ్వర్యం లో హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఏర్పడిన తర్వాత జిల్లాలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఎంపికలు, శిక్షణ శిబిరాలను నిర్వహిస్తూ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు జిల్లా జట్టును పంపుతున్నందుకు, గత మూడు సంవత్సరాలలో రెండుమార్లు ఆర్మూర్‌లో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాయ్స్ టోర్నమెంట్, రాష్ట్ర స్థాయి జూనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్లను నిర్వహించినందుకు గాను జిల్లా సంఘాన్ని అభినందించారు. గత నెలలో ఢిల్లీలో జరిగిన హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఎన్నిక లలో తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైనందుకు జిల్లా హ్యాండ్ బాల్ సంఘ బాధ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం పూర్తి స్థాయి కార్యవర్గ సభ్యులను తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ అనుమతితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

### నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఇదే

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం చైర్మన్‌గా అల్జాపూర్ దేవేందర్, పాట్రన్ గా టీ. విద్యాసాగర్ రెడ్డి, జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షులుగా కోల గంగ మోహన్ చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ఎర్రం గంగాధర్, కే. సునీత, సౌడ సురేష్, బి. శ్యామ్, బర్కుంటా బాపూరావు, ప్రధాన కార్యదర్శిగా పింజ సురేందర్, సంయుక్త కార్యదర్శులుగా అనుపల రజిత, సదమస్తుల రమణ మూర్తి, ఎస్. మాధురి, ఏ. సతీష్ రెడ్డి, లింగం, కోశాధికారిగా గట్టడి రాజేష్, నిర్వహణ కార్యదర్శిగా టి. రాహుల్, టెక్నికల్ కమిటీ ఇన్చార్జిగా ఎం. సాయి కుమార్, కార్యవర్గ సభ్యులుగా టీ. నికిత, సంజీవ్, ఎం. నరేష్, శ్రవణీత్, బి. సాయికుమార్, రవీందర్ రెడ్డి, పోహార్ విటోబ శేఖర్, కర్తన్ నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, హ్యాండ్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# పిఆర్టియు తెలంగాణ నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

## జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కనకపురం రవీందర్, నీరగొండ బుచ్చన్న

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పిఆర్‌టియు తెలంగాణ నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటయింది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్ రెడ్డి నిజామాబాదు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడుగా కృపాల్ సింగ్, జిల్లా అధ్యక్షునిగా కనకపురం రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నీరగొండ బుచ్చన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పొట్లూరి నాగేశ్వర్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

# విద్యార్థుల సమస్యలపై పోరాడుదాం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తామని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం బోధన్ నియోజకవర్గం అధ్యక్షులు చంటీ అన్నారు. బి.సి స్టూడెంట్ ఫెడరేషన్ బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు గా చంటిని నియమించారు.ఈ మేరకు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరివెసు సంతోష్ బోధన్ పట్టణంలో నియామక పత్రం అందజేశారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చంటీ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై నిరంతరం నా వంతుగా పోరాటం చేస్తానని తెలిపారు. నియామక పత్రం అందజేసిన వారిలో బీసీ నేతలు రవిశంకర్ గౌడ్, మహమ్మద్, కోర్బ శ్రీకాంత్, రమణ, సాయిలు తదితరులు ఉన్నారు.

# దశాబ్దికాలంగా కార్యకర్తల పోరాట ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన పోరాట ఫలితంగానే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబీర్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో భాగంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణం లోని పివిఆర్ గార్డెన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నామంటే కార్యకర్తల పది సంవత్సరాల పోరాటం, వారి కష్ట ఫలితమే అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు కార్యకర్తలు మా కోసం కష్టపడ్డారు, ఇప్పుడు మీకోసం తిరిగి కష్టపడి మిమ్మల్ని నాయకులుగా చేయడం మా బాధ్యత అని అన్నారు. రాహుల్ గాంధీ 4 వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి దేశవ్యాప్తంగా ప్రజల మనసులను అర్థం చేసుకుని, తెలంగాణ ప్రజల కావలసిన పథకాలను రూపొందించి అందిస్తున్నారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రను ప్రారంభించారన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు తెలుపుతూ ప్రజా పాలన అందివ్వడానికే ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొంది పార్లమెంట్ లో ఆమోదింప చేయడానికి ఈనెల 5వ తారీఖు నుంచి ఢిల్లీలో ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. రాష్ట్రంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని, దాని రద్దు చేసే కుట్రలు జరిగిన కోర్టు ద్వారా దాన్ని కొనసాగిస్తున్నాం అని చెప్పారు. రేవంత్ రెడ్డి నిర్వహించిన కులగనన సర్వే ద్వారా మైనార్టీలు 12 శాతానికి పైగా ఉన్నారని, దీనితో ఇక మైనార్టీ రిజర్వేషన్ ఎవరు ఎన్ని కుట్రలు చేసినా దాన్ని ఆపలేరన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరుపేదల ఓటు హక్కును తొలగిస్తోందని, దేశ సంపదను అంబానీ, అదానీ వంటి ఉన్నత వర్గాలకు దోచిపెడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జహీరాబా ద్ ఎంపీ సురేష్ షట్కార్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, లక్ష్మీ కాంతారావు, రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, తదితరులున్నారు.

# బాన్సువాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులలో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం చందూర్, మోస్రా మండల సముదాయ భవనాలు, మోస్రా లో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై భవనాలను ప్రారంభించిన నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క ), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , జహీరాబాదు పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కర్ , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు , మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , నాయకులు పోచారం సురేందర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి , బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ,ఉమ్మడి వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా , ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల శ్రీనివాస్ , కోటగిరి మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు గైక్వాడ్ హన్మంతు, బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న పెద్దపట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని భారత్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నాడు బోర్లం గ్రామ వాస్తవ్యులు గాదె రమేష్ సునీత ల కుమారుడు గాదే శ్రీనివాస్- గాయత్రి లవివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగానూతనవధూవరులను ఆశీర్వదించిన తాజా మాజీ బొల్లం గ్రామం ఎంపీటీసీ పెద్దపట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి (బాన్సువాడ డివిజన్ తెలంగాణఉద్యమ ఫోరం చీఫ్ అడ్వైజర్). ఈ కార్యక్రమంలో బోర్లం గ్రామ ఆర్యవైశ్య సంఘం నాయకులు గాదె రమేష్ , కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరీశెట్టిరాజు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్ రెడ్డి, ముదిరాజ్ సంఘం యువ నాయకులు సింగరి సంతోష్, మున్నూరు కాపుయూత్ నాయకులు మంద గణేష్ (బబ్లు), జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రజాక్ ,సంగం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సదర్ దాడిగా హైమద్, షేక్ మహబూబ్, గ్రామస్తులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని మండలం కేంద్రంలో ఉన్న (ఎస్.సి,ఎస్.టి,కేజీబీవీ) బాయ్స్,గర్ల్స్ వసతి గృహలల్లో విద్యార్థులకూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి ,జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో తరచూగా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని సంక్షేమ హాస్టళ్లల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజాన్ సంఘటనల కారణంగా ఆదివారం నాడు వసతి గృహలల్లో విద్యార్థులతో మాట్లాడి వారి మధ్యన భోజనాన్ని తనిఖీ నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హాసలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాని తప్పనిసరిగా అందించాలి.అదేవిదంగా కనీస అవసరాలు తీర్చుకునే మరుగుదొడ్లు, స్నానపు గదులు స్థితిగతులను మెరుగు పార్చాలని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్,వార్డెన్,ఉపాధ్యాయులు, సిబ్బందిలు విద్యార్థులకూ అందించే భోజనం విషయంలో ఎప్పటికి అప్పుడు నాణ్యతను చూసుకొని విద్యార్థులకూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి భోజనాన్ని అందించాలని వసతి గృహ ప్రిన్సిపాల్,వార్డెన్, ఉపాధ్యాయులకూ,సిబ్బందిలకు ఆయన తెలియజేయడం జరిగింది.

# సాయిలు సార్ పదవి విరమణలో పాల్గొన్న కాసుల బాలరాజు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయులుగా పదవి బాధ్యతలు నిర్వహించి ఆదివారం పదవీ విరమణ పొందారు. సాయిలు సార్ పదవి విరమణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శకం చేశారు. సహచర ఉపాధ్యాయ బృందం ప్రతినిధులు పూలమాల, జ్ఞాపికా,శాలులతో ఘనంగా సన్మానించి కలసి పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. వారి శేష జీవితం ప్రశాంత వాతావరణంలో గడవాలని, అలాంటి శక్తి యుక్తులు ఆ భగవంతుడు వారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్త తో పాటు సహచర ఉపాధ్యాయ బృందం ప్రతినిధులు, సిబ్బంది, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



టైమ్స్ ఆఫ్ వార్త
since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
04-08-2025



# సీతక్క సమక్షంలో బయటపడ్డ విభేదాలు

## పోచారం-ఏనుగు వర్గీయుల మధ్య నినాదాలులిలి

## బాన్సువాడలో ఉద్రిక్తత

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గంలో వర్గపోరు మరింత ముదిరింది. ఆదివారం ఇక్కడ జరిగిన మంత్రి సీతక్క పర్యటనలో కాంగ్రెస్ నేతలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయుల మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. మోస్రా, చందూర్ గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లోనే రెండు వర్గాలు పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ ఒకరినొకరు వ్యతిరేకించాయి. "పోచారం జిందాబాద్", "రవీందర్ రెడ్డి జిందాబాద్" అంటూ వర్గీయులు నినాదాలు చేశారన్నది విశేషం. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏనుగు వర్గీయులను పోచారం వర్గీయులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. ఇలాంటి పరిణామాలు ఉంటాయని ముందుగా ఊహించిన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాగ్రత్తతో వ్యవహరించిన పోలీసుల తక్షణచర్యతో గొడవలు నివారయ్యాయి. అంతకుముందు, మంత్రి సీతక్క మండల సమీకృత కార్యాలయ భవనాల



ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

# జగదేవ్ పూర్ చౌరస్తాలో ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి

- ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన స్థలంలో ఎటువంటి షాపులు, కార్మికులు నిలబడకుండా కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశం
- లారీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి పలికిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేవ్ పూర్ చౌరస్తాలో మిట్ట మధ్యాహ్నం చోటు చేసుకున్న హెూరా లారీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సంఘటన స్థలాన్ని సందర్శించారు. భువనగిరి పట్టణాన్ని నగరంగా మార్చాలన్న దేశంతో సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతున్న తరుణాన రహదారి వెంట పార్క్ స్థలాలను ఆక్రమించుకొని నిర్వహిస్తున్న దుకాణాలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేగాక జగదేవ్ పూర్ చౌరస్తాలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వేలాదిమంది కార్మికుల అడ్డగా మారిందని, గతంలో చోటు చేసుకున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఎవరు రోడ్లపై నిలబడకుండా పోలీసులు తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేగాక ప్రధాన కూడళ్లలో పాద చారులకు, ద్విచక్ర వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రధాన రోడ్డు వెంట ప్రమాద హెచ్చరిక హెచ్చరికల బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



ఆదివారం భువనగిరి పట్టణం జగదేవపూర్ చౌరస్తా లో చోటు చేసుకున్న అతి ఘోరమైన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియో చెల్లించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆయన డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా పట్టణంలోని అన్ని ముఖ్య కోడళ్ళలో పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ పోలీసులను ప్రతి కూడలిలలో ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ఉండే విధంగా చూడాలని ట్రాఫిక్ పోలీసు అధికారులతో కోరారు. రోడ్డులపై జీబ్రా క్రాసింగ్ పెయింట్ వెయ్యాలి. ఫుట్ పాతుల స్థలం మొత్తం పాదచారులు నడవడానికి వీలుగా తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే, భువనగిరి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పైళ్ళ శేఖర్ రెడ్డి డిమాండ్ చేస్తున్నాను..

# బీర్కూర్‌లో బిజెపి పోలింగ్ బూత్ సంపర్క్ అభ్యాన్ మహెూత్సవం...


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు బీర్కూరు మండలంలో తిమ్మాపూర్ , బీర్కుర్ తాండ గ్రామంలో ఆదివారం పోలింగ్ బూత్ సంపర్క్ అభ్యాన్ మహెూత్సవం నిర్వహించడం జరిగింది . పోలింగ్ బూత్ లు 176,184,185 బూత్ లాల్లో బూత్ కమిటీ సభ్యుల తో వారి పోలింగ్ బూతులలోని ప్రతి ఇంటికి వెళ్లి డోర్ స్టిక్కర్, పాంప్లెట్ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేళ్ల.సాయికిరణ్ బూత్ అధ్యక్షులు పండరి ,బాలాజీ, తారాచంద్, బిజెపి మండల ఉపాధ్యక్షులు హనుమాన్లు, బసవరాజ్ బిజెపి నాయకులు మనోజ్, సాయిబాబా, తదిత ర కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తిరుమలపురంలో బిజెపి పోలింగ్ బూత్ సంపర్క్ అభ్యాన్ మహెూత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ మండలంలోని తిరుమలాపూర్‌లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఆదివారం నాడు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, జిల్లా కార్యదర్శి పయ్యుల శంకర్ గౌడ్, జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల కన్వీనర్ దర్జీ మహేష్, బూత్ అధ్యక్షులు మహేందర్, సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం ఆర్మూర్ బైపాస్ నుండి పెర్కిట్ చౌరస్తా వరకు తెలంగాణ రాష్ట్ర ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , రాష్ట్ర పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ మినిస్టర్ సీతక్క ల తో కలిసిమాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి తో పాటు బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## భువనగిరి డెత్ కార్నర్ జగదేవ్‌పూర్ చౌరస్తా

# హృదయ విదారక రోడ్డు ప్రమాదం

- పెళ్లి చూపుల కోసం పూలు, స్వీట్లు కొనుగోలు చేసేందుకు నిలుచున్న వారిపై దూసుకుపోయిన లోడ్ లారీ
- కాబోయే పెళ్లి కుమారుడు రామకృష్ణ యాదవ్ లారీ ముందు భాగంలో ఇరుకోని మృతి
- అతని పక్కనే నిలుచున్న ఇద్దరికీ తీవ్ర గాయాలు, గాంధీకి తరలింపు
- కన్నీటి పర్యంతమైన మృతుడి బంధువులు. చూపరుల హృదయాలను కదిలించిన రాజస్థాన్ లారీ యాక్సిడెంట్
- అదే స్థలంలో గతంలో లోడ్ లారీలు ఢీకొట్టి సుమారు ఆరుగురు మృతి
- టీ స్టాల్, పాన్ షాప్ తెరిచి ఉంటే మృత్యువు ఒడిలో మరెందరో?
- ప్రాణాలతో బయటపడ్డ లారీ డ్రైవర్, క్లీనర్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి





యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డెత్ కార్నర్ గా పిలువబడే జగదేవ్ పూర్ చౌరస్తాలో మిట్ట మధ్యాహ్నం రాజస్థాన్ కు చెందిన భారీ లోడ్ లారీ ఎదురుగా ఉన్న స్వీట్ షాప్ దగ్గర నిలుచున్న యువకులపై దూసుకెళ్లింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో భువనగిరి పట్టణం సంతోష్ నగర్ కు చెందిన నక్కల కిష్టయ్య తండ్రి రవీందర్ ఇంటిలో పెళ్లి చూపుల కోసం హైదరాబాద్ సూరారం నుండి వచ్చిన రామకృష్ణ యాదవ్ అతని స్నేహితులు సాయి ఇరువురు కలిసి పూలు, స్వీట్ ను కొనుగోలు చేసేందుకు డెత్ కార్నర్ గా పిలువబడే జగదేవ్ పూర్ చౌరస్తా ఎదురుగా వైన్ షాప్ ప్రక్కన కలిగి ఉన్న బేకరీలో స్వీట్ కొనుగోలు చేసేందుకు నిలుచున్నారు. అతని పక్కనే రామన్నపేట మండలం తుమ్మల గూడెం గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై నిలుచున్నాడు. తుర్కపల్లి వైపు నుండి చిట్యాల జాతీయ రహదారి వైపు వెళ్లేందుకు రాజస్థాన్ కి చెందిన లోడ్ లారీ ఆర్ జె 11 జి బి 3628 అను లోడ్ లారి అతివేగంగా అదుపుతప్పి ఎదురుగా ఉన్న లిక్కర్ మార్ట్ వైన్ షాప్ వైపు దూసుకొచ్చింది. అదృష్టవ శాత్తు కుడివైపులో ఉన్న స్వీట్ షాప్ ముందు నిలుచున్న శివరామకృష్ణ యాదవ్, సాయి, ఆతనితో పాటు శివ అనే మరో వ్యక్తి నిలుచున్నారు. క్షణాల్లోనే లారీ మృత్యువు రూపంలో వీరిపై దూసుకొచ్చింది. పెళ్లి పీటల పై కూర్చొని పప్పు అన్నం తినాల్సిన శివకుమార్ యాదవ్ క్షణాలలో పరలోక గ్రస్తు దయ్యాడు. అతనితో పాటు నిలుచున్న ఇరువురు తీవ్ర గాయాల పాలయ్యారు. హుటా హుటీన వారిరువురిని భువనగిరి ఏరియా ఆసుపత్రిలో ప్రధమ చికిత్స నిర్వహించి తదుపరి చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ హృదయ విదారక సంఘ టనను క్షణాలపై తెలుసుకున్న రామకృష్ణ యాదవ్ బంధువులు హుటా హుటి న భువనగిరి కి చేరుకున్నారు, ఏరియా ఆసుపత్రి మర్చ్యురీలో ఉన్న రామకృష్ణ యాదవ్ మృతదేహానికి చూసి కన్నీటి పర్యంతమయ్యారు. వారి రోదనలు చూపరుల హృదయా లను కదిలించాయి. కూత పెట్టు దూరంలో ఉన్న భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు లారీ యాక్సిడెంట్ జరిగిన స్థలాన్ని చేరుకున్నారు. అనంతరం ట్రాఫిక్ డ్యూటీ చేయాల్సిన పోలీసులు నెమ్మదిగా చేరుకున్నారు. అప్పటికే టౌన్ పోలీసులు భారీ క్రేన్ ను సంఘటన స్థలానికి రప్పించి లారీ ముందు భాగంలో ఇరుక్కున్న రామకృష్ణ యాదవ్ మృతదేహానికి వెలికి తీశారు. లారీని భారీ క్రేన్ సాయంతో పక్కకు తీసి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టా రు. రాజస్థాన్ చెందిన లారీ డ్రైవర్, క్లీనర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి విచారిస్తున్నామని టౌన్ సిఐ రమేష్ తెలిపారు. సంగటన జరిగిన స్థలంలో కలిగి ఉన్న టీ స్టాల్, పాన్ షాప్ తెరిచి ఉంటే మరెందరో మృత్యువాతకు గుర య్యేవారని పలువురు వాపోయారు. కోసమెరుపు ఏమిటంటే ఇంత పెద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ప్రజలందరూ ఉత్కంఠంతో ఉన్నప్పటికీ పక్కనే ఉన్న వైన్ షాప్, లిక్కర్ మార్ట్ యజమాని మద్యం అమ్మకాలను యదావిధిగా కొనసాగించడం ఆశ్చర్యాన్ని కోల్పోతుంది.

### ట్రాఫిక్ సిగ్నల్ పక్కనే ఎస్ వి గ్రూప్ వైన్ షాప్, లిక్కర్ మార్ట్

### షాప్ నెంబర్ గజిట్ 5 ద్వారా యజమాని ఒకరైతే అమ్మకాలు బినామీ వ్యాపారస్తులు

### నిబంధనలకు విరుద్ధంగా సిటింగ్ రూమ్ ఆ.. ఫంక్షన్ హాల్ ఆ?

### మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు, ఉదయం 8 గంటలకి తెలుసుకుంటున్న వైన్ షాపుల తలుపులు

### టైటిల్ లేని వైన్ షాప్, లిక్కర్ మార్ట్ కు ఎక్సైజ్ అధికారులు అనుమతులు ఎలా మంజూరు చేశారని ప్రశ్నిస్తున్న నెటిజన్లు

### జగదేపూర్ చౌరస్తా డెత్ కార్నర్

### ట్రాఫిక్ సిగ్నల్ జంక్షన్, ఎదురుగానే టౌన్ పోలీస్‌స్టేషన్

### రోడ్డు మీదనే మద్యం బాబుల కోసం వంటల తయారీ

### వక్ఫ్ బోర్డ్ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 1073లో అనుమతించిన అధికారులు ఎవరు??

### సంబంధిత అవినీతి అధికారులపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని, ప్రమాదాలను నివారించాలని డిమాండ్

గత కొన్ని సంవత్సరాలుగా జగదేవ్ పూర్ చౌరస్తాను గతంలో అధికారులు డెత్ కార్నర్ గా పేర్కొన్నారు. ెల్లవారుజామున పారిశుద్ధ్య కార్మికులపై తుర్కపల్లి వైపు నుండి అతివేగంతో అదుబ్బతప్పిన లోడ్ లారి దూసుక పోవడంతో భువనగిరి మున్సిపాలిటీ కి చెందిన ఇరువురు పారిశుద్ధ కార్మికులు మృతి చెందారు. అదేవిధంగా మరో మారు అదే స్థలం లో మరో మారు లోడ్ లారీ దూసుకురావడంతో బైక్ మెకానిక్ అక్కడి కక్కడే మృతి చెందడమే గాక అతని దుకాణం ధ్వసమైంది. తదనంతరం మరో లారీ పాదచారుల పై దూసుకు పోవడంతో మరో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. దక్షిణా ది రాష్ట్రాల నుండి సుమారు 3 వేల మేర భారీ రోడ్ లారీలు, కంటైనర్లు, ఈ చౌరస్తా నుండి ప్రయాణించి హైదరాబాద్ విజయవాడ రహదారి చిట్యాల చేరుకొని మద్రాస్, విజయవాడ వైపు వెళ్తాయి. అంతేగాక 18 టైర్ల ఇసుక లారీలు కూడా ఈ మార్గం గుండా వెళ్తుంటాయి. వరుస లారీ ప్రమాదాల సంఘటనలు చోటు చేసుకోవడంతో పోలీస్ అధికారులు ఈ చౌరస్తా సెంట ర్లో సిగ్నల్ పాయింట్ ను గతంలో ఏర్పాటు చేసారు. ఈ ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ కాస్త రోడ్డు మధ్యలో నుండి వైన్ షాప్ అక్కకు తరలించబడింది. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభు త్వం ఎక్సైజ్ పాలసీలు భాగంగా 1 డిసెంబర్ 2023లో గజిట్ నెంబర్ 5 ద్వారా బీసీ కేటగిరి చెందిన వ్యక్తికి లాటరీ ద్వారా వైన్ షాప్ నెంబర్ 9 మంజూరు అయింది. నిబంధనలకు విరుద్ధంగా ఎస్ వి గ్రూప్ చెందిన బాలకృష్ణ జైపాల్ రెడ్డిలు అక్రమ మార్గాల ద్వారా కొనుగోలు చేసి శిల్ప హెూటల్ ప్రాంగణంలో గతం లో ఏర్పాటు చేశారు. శిల్ప హెూటల్ అగ్రిమెంట్ పూర్తయిన తదుపరి జగ్గయ్యపేట చౌరస్తా పక్కనగల సర్వేనెంబర్ 1073 లో కలిగి ఉన్న వక్ఫ్ బోర్డ్ స్థలంలో, అక్రమ మార్గాల ద్వారా భునగిరి మున్సిపాలిటీ అధికారులు డబ్బులు దండుకొని బిల్డింగ్ పర్మిషన్ మంజోరు చేసినట్లు విశ్వసనీయసమాచారం, బీసీ అభ్యర్థికి అలాటైనా వైన్ షాపును నిబంధనలకు విరుద్ధంగా తీసుకొని, సంవత్స రానికి ఐదు లక్షల రూపాయల అదనపు ఫీజు కట్టి లిక్కర్ మార్ట్ ను రోడ్డు పై ఏర్పాటు చేశారు. అప్పట్లో ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి కనుసన్నలలో యాజమాన్య హక్కులు పొందిన వీరు ఉదయం 8 గంటల నుండే వైన్ షాప్ మందు ను విక్రయాలు ప్రారంభమవుతుంటాయి. అంతే గాక జగదేవ్ పూర్ చౌరస్తా లో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వేలాది మంది కార్మికుల అడ్డాగా మారింది. ప్రమాదాలను నివారించేందుకు కార్మికుల అడ్డా ను తొలగించేందుకు పోలీసులు గతం లో నోటీసులు జారీ చేశారు. కొంతకారం ఒక పోలీస్ కానిస్టేబుల్ కూడా నియమిం చారు. అయినా వేలాది మంది ఇతర రాష్ట్రాల కార్మికుల అడ్డాగా పేరుగాంచింది. ఈ ప్రమాదకర పరిస్థితులలో మీనా నగర్ శిల్ప హెూటల్ హెూటల్ ప్రాంగణంలో ఉండాల్సిన ఈ వైన్ షాపు ను జగదేవ్ పూర్ చౌరస్తాకు నాటి ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి చొరవతో తరలించ బడింది, ఇతర రాష్ట్రాల కార్మికుల చౌరస్తా కావడం తో అదనపు రుసుము చెల్లించి లిక్కర్ మార్ట్ ను ప్రారంభించారు. రోడ్డును పార్కింగ్ స్థలంగా వాడుకుంటూ సమయపాలన, కంప్యూటర్ రసీదులు కొనుగోలుదారులకు జారీ చేయకుండా ఇష్టానుసారంగా వ్యాపారం కొనసాగిస్తున్నా చర్యలు చేపట్టాల్సిన ఎక్సైజ్,పోలీస్ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంతో జగదేపూర్ చౌరస్తా డెత్ కార్నర్ గా మారింది. వైన్ షాప్ ను మంజూరు చేయకూడదని ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు భువనగిరి పట్టణానికి చెందిన పలువురు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ మామూళ్ల, టార్గెట్ల మత్తులో జోగాడుతున్న అధికారులకు ప్రజల ప్రాణాలు లెక్కలేవని రుజువయింది. ఎక్సైజ్ నిబంధనల మేరకు నేషనల్ హైవే రోడ్ ఎడ్జి నుండి ఎన్ని మీటర్ల అవతల వైన్ షాపులు మంజూరు చేయాలన్న విషయం అధికారులకు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు.